హైదరాబాదు అక్టోబర్ 22 [పి. ఎస్. ఎస్] భారతదేశంలోని ముహమ్మదీయులందరూ దేశరక్షణకు సన్నద్ధమవాలని విజ్ఞప్తి చేస్తూ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు మలిక్ మహమ్మద్ అలీఖాన్ ఆఫ్ నగర్ నుండల్ కా గౌస్ కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ రహీం ఆబాద్ నిడోశ సంయుక్త ప్రకటన చేశారు

ఉత్తమ తెలుగుచిత్రంగా 'మంచి మనసులు' ఎన్నిక

ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల ఫిలిం బ్యాలెట్ ఫలితాలు

హైదరాబాద్, అక్టోబరు 21 [ఎ యస్ యస్] ఉస్మానియా విశ్వ విద్యాలయ విద్యార్థులు నిర్వహించిన ఫిలిం బ్యాలెట్‌లో, "మంచి మనసులు" ఉత్తమ చలన చిత్రంగా ఎన్నికైంది.

ఈ నెల 17న తేదీన ముగిసిన ఈ బ్యాలెట్‌లో ఐదువేలమంది విద్యార్థులకు పైగా పాల్గొన్నారు.

బ్యాలెట్ వోట్ లెక్కింపు కార్యక్రమాన్ని 'ఆంధ్రభాషా నిలయం' కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేశారు

ఉస్మానియా విశ్వ విద్యాలయ తెలుగు విభాగపు ప్రొఫెసర్ డాక్టర్ దివాకర్ల వెంకటావధాని, నవ్యసాహితీ సమితి కార్యదర్శి శ్రీ వి. రామారావు శ్రీ పోతుకూచి సాంబశివరావు శ్రీ తుర్గా కృష్ణ మోహన్ రావు [ఎ ఆర్ [లు జడ్జీలుగా వ్యవహరించారు

ఎన్నికల పర్యవేక్షకులుగా శ్రీ కె. వి. రావు వ్యవహరించారు బ్యాలెట్ నిర్వాకులు శ్రీయుతులు వి. ఆర్. కె. రావు ఆర్. శోభిర్మయి వోటు లెక్కించారు ఫిలిం బ్యాలెట్ ఫలితాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి

ఉత్తమ దర్శకుడు శ్రీ ఆదుర్తి సుబ్బారావు ఉత్తమ నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు శ్రీమతి ఉత్తమ సహాయ నటి టుడు శ్రీ కుమారి సావిత్రి ఉత్తమ హాస్యనటుడు శ్రీ రేలంగి. ఉత్తమ సంగీత దర్శకుడు శ్రీ యస్ రాజేశ్వరరావు ఉత్తమ నేపథ్య గాయని గాయకులు శ్రీ ఘంటసాల, శ్రీమతి పి. సుశీల.

బ్రిటన్‌నుంచి ఇరాన్‌కు పౌ. 3,87,000ల సహాయం

లండన్ అక్టోబరు 22

ఇరాన్‌లో భూకంపంవల్ల నష్టమైన వారి సహాయానికి పౌ 3,87,000 అంత విలువగల బ్రిటిష్ ప్రజలు ఇచ్చారు దాదాపు ఆ సొమ్ము కూడా ఇరాన్‌కు సరకుల పరంగా పంపిణీ చేశారు అవి వాటికి ఖర్చయినవి

విరాళాలలోనూ టెలివిజన్ ద్వారా విజ్ఞప్తి చేసిన ఆరు వారములు యిచ్చిన బ్రిటిష్ రెడ్ క్రాస్ కార్యాలయానికి చిన్న చిన్న మొత్తాలు ఇంకా విరాళాగా వస్తున్నవి ఇరాన్‌లో భూకంపం వల్ల జరిగిన నష్టం వివరించే ఫొటోలు మూడు ఇరాన్ షా కృతజ్ఞత చెప్పే పిలిమూ పంపే వాగ్దానం బ్రిటిష్ యూనిసెఫ్ విడుదల చేశారు.

ఎలెన్ రాయ్ హత్య కేసులో నిందితుల విడుదల

అలహాబాద్, అక్టోబర్ 22 పి టి ఐ మహాప్రసిద్ధ రిటైర్డు సివిల్ సర్వీసు అధికారి కార్యకుడు స్వర్గీయ ఎమ్ ఎన్ రాయ్ పత్నిమణి శ్రీమతి ఎలెన్ రాయ్ హత్య కేసులో నిందితులైన ఇద్దరు డెహరాడూన్ యువకులను అలహాబాద్ హైకోర్టు డివిజన్ బెంచ్ నేడు విడుదల చేసింది

లాలాగూడ ఆర్యసమాజ్ ఎన్నికలు

హైదరాబాద్, అక్టోబర్ 22

ఆర్యనగర్ లాలాగూడ ఆర్య సమాజ్ ఎన్నికలు నిన్న జరిగాయి వివిధ పదవులకు దిగువవారు ఎన్నికయ్యారు

పాల్గొన్న శ్రీ యం. పోదయ్య ఉపాధ్యక్షుడు శ్రీ సి లక్ష్మీనారాయణ మంత్రి శ్రీ ఓ సర్వేశ్వర్ ఉపమంత్రి శ్రీ డి పరశర్ కోశాధ్యక్షులు శ్రీ డి యాదగిరి పుస్తకాధ్యక్షులు శ్రీ యస్. విఠల్ ఆంతరంగసభ్యులుకూడా ఈసమావేశంలోనే ఎన్నికయినారు.

చైనా ఆరోపణల ఖండన

న్యూఢిల్లీ అక్టోబర్ 22 పి టి ఐ మన్ మహోన్ లేఖకు దక్షిణ గాంగోలా స్థావర ప్రాంతంలో చైనా యీ నెల 21వ తేదీ ఉదయం భారత స్థావరాలపై పెద్దదాడి సాగించిన విషయం చైనా ప్రభుత్వం నిన్న పంపిన లేఖలలో తేటతెల్లగా కనిపిస్తుంది

పెకింగ్‌లో భారతదౌత్య ప్రతినిధి నిన్న అందజేసిన యీ లేఖ గత రాత్రి పొద్దుపోయిన తర్వాత యిక్కడ విదేశాంగ కార్యాలయానికి అందజేశారు అధికార ప్రతినిధి ఒకరు నేడు పేర్కొన్నారు

పెకింగ్ కాలమానం ప్రకారం ఉదయం 7 గంటలకు భారతస్థావరాలు చైనా సరిహద్దు గస్తీ సైనికులపై దాడి చేసినట్టు ఆ లేఖలో ఆరోపించారు కాలమానం ప్రకారం అది ఆదివారం నేడుజామున 4.30 గంటలని అధికారి చెప్పారు

బాంబులతో దాడి జరిపినట్టు భారత కాలమానం ప్రకారం నేడు జామున 4.30 గంటలకు పి టి ఐ. పెకింగ్ వార్తను ప్రసారం చేయడం ఆశ్చర్యకరమని పెకింగ్ ఆ వార్తను అంతకు పూర్వమే విడుదల చేసి ఉండాలని ఆ అధికారి చెప్పారు.

'చైనా దురాక్రమణ పంచశీలకే విరుద్ధం'

ఆసియాప్రాంత స్వేచ్ఛావాణిజ్య సంఘ సమావేశం తీర్మానం

టోక్యో, అక్టోబర్ 22 రాయిటర్] భారత భూభాగంలో చొచ్చుకు రావడంలో చైనా అనుసరించిన దురాక్రమణ విధానాలను ఖండిస్తూ దేవిసమీక్షాసభాధ్యక్షుడిని స్వేచ్ఛావాణిజ్య సంఘాల అంతర్జాతీయ సమాఖ్యకు చెందిన ఆసియా ప్రాంతీయ ఆరవ సమావేశం నేడు విడుదలచేసింది

ఈ సమావేశ తీర్మానంలో ఇలా పేర్కొన్నది. టోక్యోలో ఈ నెల 11 వ తేదీ నుంచి 20 వ తేదీ వరకూ సమావేశమైన స్వేచ్ఛావాణిజ్యపు ఘోర అంతర్జాతీయ సమాఖ్య ఆసియా ప్రాంత ఆరవ సమావేశ.

"ఆసియా, ఆఫ్రికా ఖండాలలో శాంతియుత సహజీవనాన్ని ప్రధాన దౌత్యవిధానంగా ఆచరించాలని బాండుంగ్ మహాసభలో ఆమోదించిన పంచశీలకు తుండి ఉటూనం కమ్యూనిస్టు చైనా పంచశీలకు విరుద్ధం

భారత భూభాగంపై దురాక్రమణ జరపడం ద్వారా ఖచ్చితంగా శాంతి అతిక్రమించిన పంచశీల సూత్రాలను చైనా అతిక్రమించడం విచారకరం

"సరిహద్దు విషయాలలో అనేక కారణాల ఫలితంగా దారుణ సాయుధ సంఘర్షణలు సంభవించాయి తద్వారా ఆసియాలో పెద్ద రాజ్యాల మధ్య అనుమానం వస్తున్న స్నేహాలకు భంగం కలిగించడం జరిగింది

"ఈ ప్రాంతంలో శాంతి సుస్థిరతకై ఇరుదేశాల ప్రజల మధ్య మిత్రత్వం నెలకొనాలని విశ్వసిస్తున్నాము"

శాంతియుత సహజీవనానికి భారత కార్మికుల అన్వేషణలోనూ, స్వేచ్ఛా ప్రజాస్వామికులకై వారు కంటున్న కలల సాఫల్యానికి సర్వవిధ సహకారం లభిస్తుందని కూడా ఈ సమావేశం తన తీర్మానంలో పేర్కొన్నది.

బి.బి.సి.ద్వారా ఇంగ్లీషు బోధన

కొన్ని లక్షల మందికి సౌకర్యం

లండన్, అక్టోబర్ 22

ఇతరభాషా ఇంగ్లీషు నేర్చుకునే అవకాశం లేని కొన్ని లక్షలమందికి బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ ఇంగ్లీషు పాఠాల ప్రసారాలు ఇంగ్లీషు భాష నేర్చుకునేందుకు ఉపయోగపడుతున్నవి రేడియో చెసిన ఇంగ్లీషు పాఠాలను విదేశాలలో ప్రసారం చేసే కేంద్రాలు 160 నుంచి 206కు పెరిగినవని బి బి సి, వార్షిక నివేదికలో ఉన్నది

నిపుణుల సహకారంతో రేడియో నెట్ ప్రసారం చేసే ఈ పాఠాల ద్వారా లోకంలోని అన్నిటి ఇంగ్లీషు నేర్చుకొన వలగుతున్నారు

ఇంగ్లీషు భాషను తరిగిన ఉపాధ్యాయులకు అదుకు పద్ధతులను ప్రసారం చేసే కార్యక్రమం మూడు సంవత్సరాల కిందట ప్రారంభమైంది. గానుపోగా రేడియో ద్వారా అందుతున్న కార్యక్రమం ఇంగ్లీషు భాషను నేర్చే పథకాలు ఇంగ్లండ్ లో సుమారుగా 1960 సంవత్సరంలో 3 కోట్ల మేడు 160 లక్షలు [కన్నా ఎక్కువ] కార్యక్రమాలనుంచి పోలియట్ రిమ్మాలో కూడా [పద్ధతి ఎక్కువ వినడి 60 ఎట్టణాలలో ఈ ప్రసారాలను వినుచున్నారు

జమాఅత్-ఉలేమా కార్యదర్శి నియామకం

హైదరాబాదు అక్టోబర్ 22 ఎ ఎస్ ఎస్

అక్కడ జరిగిన జమాయత్ ఉలమా ఎలక్షన్ [ప్రధాన కార్యదర్శి గాను, మౌలానా అబ్దుస్ సుబహాన్ కార్యదర్శిగాను ఎన్నికయ్యారు యస్ యమ్. హాసిమ్ నేడు నామినేట్ చేశారు

చైనాతో పోరాటానికి 50 వేల గెరిల్లా దళం

సమీకరించడానికి అఖిల భారత అరబ్ సంఘం సన్నాహాలు

హైదరాబాదు, అక్టోబరు 22 (ఎ. యస్. యస్.)

సరిహద్దులలో చొచ్చుకవస్తున్న చైనా సైనికులను తిప్పికొట్టడంలో భారత సైన్యానికి తోడ్పడే నిమిత్తం అఖిల భారత అరబ్ సంఘం వెంటనే దేశంలో 50 వేలమంది అరబ్ గెరిల్లా దళాన్ని తయారు చేస్తున్నది.

నగరంలో ఎల్లిస్ బ్రిడ్జ్ రెస్టారెంట్ మెట్టు పాలనుయత్ సమీపంలోని సంఘ ప్రధాన కార్యాలయంలో జరుగుతుంది.

అరబ్ సమ కార్యవర్గ సభ్యులు నేడు సమావేశమై ఉత్తర సరిహద్దులలో చైనా దురాక్రమణవల్ల యేర్పడ్డ పరిస్థితి సమీక్షించింది

గెరిల్లాదళం ప్రతిపాదనను ప్రధాని నెహ్రూ తిరస్కరించారు. శ్రీకృష్ణమీనన్‌తో చర్చించే నిమిత్తం అరబ్ సంఘార్యక్షుడు శ్రీ ఉస్మాన్ బిన్ సహల్ న్యూఢిల్లీకి వెడతారు.

చెటపటి రికూట్ మెట్టు మొదలు పిటపలసేదిగా జిల్లా శాఖలకు ఆదేశాలు వెళ్ళాయి

'చైనా దురాక్రమణ పట్ల రాష్ట్ర సోషలిస్టుపార్టీ అధ్యక్షుని నిరసన

హైదరాబాదు అక్టోబరు 22

సోషలిస్టుపార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖాధ్యక్షుడు శ్రీ వి. ముకుందారెడ్డి పరిహద్దు ప్రాంతంలో చైనా దురాక్రమణను ఖండిస్తూ నేడొక ప్రకటన చేశారు

భారతీయులు శాంతిముకులైనప్పటికీ, ఆత్మగౌరవం కాపాడుకొనేటానికి ఆయుధం పట్టవలసి వచ్చినప్పుడు వెనుకాడరని యుద్ధోన్మాదులైన చైనా దురాక్రమణదారులను తగిన రీతిలో పరాభవించుకుంటారు అవసరమైన అన్నిచర్యలను చేపట్టగలరని విజ్ఞులైన ప్రజలు ప్రభుత్వానికి అడుగడుగునా నిలవాలని కోరారు

'భాత్రుహత్యా సదృశం'

అమెరికన్ కమ్యూనిస్టు పత్రిక వర్కర్ వ్యాఖ్య

న్యూయార్క్, అక్టోబర్ 22 రాయిటర్ 'సోదర హత్యా సదృశమైన' భారత, చైనా సరిహద్దు సమస్యలను నిరమి చాలవి అమెరికా కమ్యూనిస్ట్ పార్టీ పత్రిక "వర్కర్" నేడు విజ్ఞప్తి చేసింది

భారత చైనా సరిహద్దు సంఘర్షణపై విదేశ కమ్యూనిస్టులు వ్యాఖ్యానించడం దాదాపు ఇదే ప్రథమం.

ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని కనీసం నిరవధిక గా పోరాటాన్ని నిలిపి వేయాలని ఈ పత్రిక విజ్ఞప్తి చేసింది

రేపటి పత్రికలో ప్రచురితమవుతున్న ఈ సంపాదకీయాన్ని ప్రచురణకు ముందు విడుదల చేశారు ఈ పత్రిక "సామ్రాజ్య వాదులు వదలిన సైమ్ బాంబు" అని ఈ పత్రిక పేర్కొన్నది

కమ్యూనిస్టుపార్టీ నేషనల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టోబరు 22 పి టి ఐ

భారత-చైనా సరిహద్దుపై చైనీస్ దురాక్రమణ ఫలితంగా ఏర్పడిన పరిస్థితి చర్చించడానికి కమ్యూనిస్టుపార్టీ నేషనల్ కౌన్సిల్ అత్యవసర సమావేశ అక్టోబరు 31 నాడు ఇక్కడ జరుగుతుంది

ఈ విషయాన్ని పత్రికటిస్తూ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ పార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశంలోనూ పిలిపి చర్చించడని కేంద్ర కార్యవర్గం అక్టోబరు 20 నాడు సమావేశమవుతుందని తెలిపారు

గుంటూరు కాంగ్రెస్ వాదులలో పి.సి.సి. అధ్యక్షుని చర్చలు

గుంటూరు అక్టోబర్ 22 పి టి ఐ

గుంటూరు మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ తరఫున అభ్యర్థులను నిలబెట్టే విషయమై ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొట్టపాటి బ్రహ్మానందరెడ్డి యిక్కడ సాయంత్రం కాంగ్రెస్ వాదులతో ప్రత్యేక సమావేశం జరిపారు

కాంగ్రెస్ వాదుల దరఖాస్తులకు ప్రాధాన్యత నివ్వడానికి కృషి జరుగుతుందని కాంగ్రెస్ వాదులు అయన తో అన్నారు

అభ్యర్థుల ఎంపికపై ప్రజలలో వారికున్న అభిప్రాయాలను తెలుసుకోవడానికి ఆయన తన పర్యటన సమయంలో ప్రజలతో సమావేశాలు జరుపుతున్నారని శ్రీ సుబ్బయ్య అన్నారు

బ్రిటిష్ దిగుమతి సుంకాల తగ్గింపు

లండన్ అక్టోబర్ 22

బ్రిటన్‌కు దిగుమతి అయ్యే కొన్ని వస్తువులపై సుంకాలు తగ్గించడం ద్వారా 90 వస్తువుల జాబితాలో 40 వస్తువులకు సుంకాలు తగ్గించి వారిపాక వివరాలు మార్చి 31 తేదీలోగా బ్రిటన్ తీసుకున్న నిర్ణయాలలో కొన్నిటి ప్రయోజనాలు ఈ ఉత్తర్వుద్వారా అమలులోకి వస్తాయి దిగుమతుల సమయంలో కామన్ వెల్త్ దేశాలకు ఇస్తున్న పాక్షిక రక్షణ పెరుగుతున్నది ఈ ఉత్తర్వు ప్రకారం

నేపాల్ ప్రాంతంలో భారీ యెత్తున దాడి

[1వ పేజీ తరువాయి]

వరకూ సంఘర్షణలు కొనసాగుతూనే ఉన్నాయి

నేపాల్‌లో భారీ ఎత్తున దాడి

నేపాల్‌లోని తూర్పు ప్రాంతాన్ని లోహాట్ డివిజన్‌లో మూడు గ్రామాలు ఖాళీ చేసి ప్రదేశానగల కొండలు స్థావరాలపై చైనా దళాలు నేడు కొత్తగా దాడి జరిపాయి

అధికారుల ప్రకటనలో కొత్తగా సమీకృతమైన చైనా దళాలు కొండలపై రోజులుగా తమ దళాలు ప్రవేశించినట్టు కనిపించింది, పెట్ తెల్లవారు జామున మూడు గంటలకు మొదలూ స్థావరంపై చైనా దళాలు భారీయెత్తున దాడి జరిపాయి ఇరుదళాల మధ్య పోరాటం ఇంకా కొనసాగుతూ వచ్చింది

నేపాలుమధ్యభూభాగంలోని లాంగ్టాంగ్ సమీపంలో చైనా తన సేనలను భారీ ఎత్తున సమీకరిస్తున్నది భారతభూభాగం లో దురాక్రమణ జరుపడానికై అక్కడకూడా సన్నాహాలు చేస్తున్నట్టు దాఖలాల వల్ల వ్యక్తమౌతున్నది

ఇటీవలి కాలంలో జనరల్ థోలా పాల్గొంటూ చొచ్చుకు వస్తున్న చైనీయులను ప్రతిఘటి చేయడానికై దృఢ సంకల్పంతో భారత దళాలు పోరాడాయి కనిదిక్షణాన అరమైలు దూరంలోనే కిలోమీటర్ స్థావరం నుంచి అధిక సంఖ్యాకులైన చైనీయుల నిరంతర దౌర్జన్యంవల్ల భారత సేనలు వెనుకకు వచ్చి వలసి వచ్చింది దాంతో నదిపక్క స్థావరాలన్నీ గతమైనప్పటికీ, సాంగ్ ఛార్ కు దక్షిణాన అనుబంధస్థావరాలలో ప్రస్తుతం పోరాట కొనసాగుతున్నది భూటాన్ టిబెట్, ఇండియా సరిహద్దులు కలిసే ప్రదేశంనుంచి భాగ్లాపరగత నాడు వుగుండా నామ్‌కాచు వదనిటివాలు అయిన ఖన్‌జనన్ వరకూ మక్ మహాన్ రేఖగా పేర్కొన్నది హామ్‌కాచూవరిగు డాఖన్ జెమెన్ వరకూ మక్ మెహాన్ రేఖ ఉన్నదని చైనా తమ లేఖలలో పేర్కొన్నది. పర్వత సానువు అగ్రానికి రెండు మూడు మైళ్ళ దూరంలో ఈ నది ఉన్నది.

ఈ నదిని కూడా దాటి దీనికి దక్షిణాన రెండు మూడు మైళ్ళ దూరాన గల ప్రదేశాలలో చైనీయులు పోరాడుతున్నారు తద్వారా మక్ మహాన్ రేఖను అతిక్రమించమని వారులోగడ పేర్కొన్నదానికి భిన్నంగా ఇప్పుడు వ్యవహరిస్తున్నారు. చైనా వలంటీర్ కారంచూసిన మక్ మోహన్ రేఖను వారు అతిక్రమించినట్లే

రెండు వేల సంవత్సరాలకు పైగా కాంతియుతంగా ఉన్న భారత చైనా సరిహద్దు పొడుగునా చైనా సేనలు చైనా భారీయెత్తున దాడిజరుపుతున్నది

తమదళాలపైకే భారత సేనలుకాల్పులు జరిపాయట

నవచైనా వార్తా సంస్థ పాతపాట

హాంకాంగ్ అక్టోబర్ 22 [రాయిటర్] భారత, చైనా సరిహద్దు పశ్చిమ భాగంలో వివాదాస్పద అక్సాయ్ చిన్ ప్రాంతమనదని సమీప ప్రాంతంలో ప్రవేశించిన భారత దళాలు గత కొంతకాలంగా పోరాటాలలోనూ అనేక మార్లు చైనా బలాలపై దాడులు జరిపాయనీ చైనా వార్తా సంస్థ నేడు ఆరోపించింది

ఆత్మరక్షణార్థం చైనా బలాలు కాల్పులు జరిపాయని భారత దళాల ప్రధాన కేంద్రాలు కొన్నిచోట్ల పాత్రికేయులు చైనా వారాలు సాధించిన విజయాలు అనుకొన్నవనీ ఈ రాష్ట్రాన్ని పేర్కొన్నది.

మరొకవైపు భారత దళాలు ఇండియా వైపున వెనుకకు వేళాయనీ కూడా పేర్కొన్నదని ఈ వార్తలలో పేర్కొనడం జరిగింది

బొంబాయిలో చైనీస్ దౌత్యకార్యాలయం ముందు ప్రదర్శనలు

బొంబాయి అక్టోబర్ 21 పి టి ఐ

చైనాను వెనక్కి నెట్టడం" అనే ఉద్యమాలు ఇక్కడ జరిగాయి ప్రజాసోషలిస్టుపార్టీ నేతృత్వంలో ఇక్కడ చైనీస్ దౌత్యకార్యాలయం ముందు ప్రదర్శన జరిగింది. ఈ ఉద్యమంలో సుమారుగా వెయి మంది పాల్గొన్నారు

వీరు చైనీస్ దౌత్యకార్యాలయ ప్రతిష్ఠకు గా నినాదాలు వ్రాసిన అట్టలు తీసుకువస్తున్నారు పోలీసులు వారు కార్యాలయానికి 10 గజాలదూరంలో అడ్డుపెట్టారు

చైనీస్ కాన్సుల్ జనరల్‌కు అందజేసేందుకు వినతిపత్రం ఒక మెమొరాండమ్ పోలీసులకు అప్పగించి వారు వెళ్ళిపోయారు

ఆరిక పరిస్థితి పర్యటన

అర్జెంటీనా అధ్యక్షుడు శ్రీ ఆర్టురో ఫ్రాండిజీ యీ వారం రోజులు పర్యటనకు ఉదయం అరుణాచలానికు అస్సాంకు బయలుదేరి వెళ్ళి కొద్దిగంటలు అక్కడ గడిపి సాయంత్రం 7 గంటలకు హైదరాబాదుకు తిరిగి వస్తారు

చైనా దురాక్రమణ దృష్ట్యా జాతీయ ప్రభుత్వాల ఏర్పాటు

ప్రధాని నెహ్రూకు ఒరిస్సా అసెంబ్లీ ఏకగ్రీవ సిఫార్సు

భువనేశ్వర్, అక్టోబర్ 22 (పి.టి.ఐ.)

చైనా దురాక్రమణ దారులతో పోరాడడానికి కృతనిశ్చయులైనట్టు అన్ని రాజకీయ పార్టీల వారు ప్రకటించిన దృష్ట్యా రాష్ట్రాలలోనూ, కేంద్రంలోనూ జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ప్రధాని నెహ్రూకు ఒరిస్సా అసెంబ్లీ నేడు ఏకగ్రీవంగా సిఫార్సు చేసింది.

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ తీర్మానంపై అసెంబ్లీ పై సిఫార్సు చేసింది

రక్షణ మండలిని కూడా ఏర్పాటు చేయాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు దీనిలో ఉండాలని కూడా సిఫార్సు చేయడ జరిగింది

దేశ ఉత్తర సరిహద్దు రక్షణలో ప్రాణాలను అర్పించిన మృతవీరుల స్మారక మాదకంగా నిశ్శబ్దాలెల్లరూ లేచి నిలబడి ఒక నిముషం మౌనం పాటించారు

మనసైనికులకు బహుమతిపొట్లాలను పంపడం తమ పదిహేనురోజుల వేతనాన్ని ప్రధానిపిహ్రూకు పంపాలని కూడా శాసనసభ్యులు నిర్ణయించారు

'ఇటీవల చైనాదురాక్రమణ దారుని నైతం మనభూభాగంనుంచి పారదోలే వరకూ విశ్రమించరాదు" అని ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ అన్నారు

మనభూభాగాన్నంచి చైనాను పారదోలడానికి పనుతున్న చర్యలకై కొత్త ప్రధాని నెహ్రూను హృదయపూర్వకంగా బలపరుస్తామని పార్టీపక్ష నాయకుడు శ్రీ ఆర్. ఎన్ సింగ్ దేవ్ ప్రజాసోషలిస్టు పక్షనాయకుడు శ్రీ ప్రసన్న కుమార్ దాస్ కమ్యూనిస్టువర్గ నాయకుడు శ్రీ గంగాధర్ మైతాయ్ పత్రికలకు అన్నారు

చైనాదురాక్రమణవైఖరికి బ్రిటన్ నిరసన

లండన్ అక్టోబర్ 22 [ఎ ఎఫ్.పి.]

భారతదేశంపై చైనా దురాక్రమణ జరుపుతున్నదనే బ్రిటన్ భావిస్తున్నదని విదేశాంగ శాఖ ప్రతినిధి నేడు ఇక్కడ అన్నారు

ఇటీవలి భారత చైనా సరిహద్దు సంఘర్షణలపై పేరుగా ఎటువంటి వ్యాఖ్యానం చేయకుండా గత నెల 27వ తేదీన సమితి జనరల్ అసెంబ్లీలో బ్రిటన్ విదేశాంగ మంత్రి లార్డ్ హోమ్ చేసిన ప్రకటనను సమర్థిస్తూ బ్రిటన్ దృక్పథం అభిప్రాయం ఇదే విధంగానే ఉన్నదని ఆయన అన్నారు.

'భారత భూభాగంలో 160 మైళ్ళు చైనా ఇప్పుడు ఆక్రమించింది. ఇండియనులు ఆయుధసమ్మతులు కావలసిన పరిస్థితి నెర్పడింది వారు శాంతిముకులే పరిస్థితిలో ఒక్కరికి తెలుసు వారు దురాక్రమణదారుకు గురియయ్యారని ప్రతి ఒక్కరికి తెలుసు అని జనరల్ అసెంబ్లీలో లార్డ్ హోమ్ వ్యాఖ్యానించారు

భారత, చైనా సరిహద్దు పోరాటంపై అమెరికా, బ్రిటన్‌తో సంప్రదింపులు జరుపుతున్నారని ఆయన అన్నారు.

చైనా దురాక్రమణకు నిరసనగా ట్రివేండ్రం విద్యార్థుల ప్రదర్శన

ట్రివేండ్రం, అక్టోబర్ 22 [పి టి ఐ]

భారత భూభాగంపై చైనాదురాక్రమణకు నిరసనగా విద్యార్థులు నేడు ఇక్కడ ప్రదర్శనలు జరిపారు

పెక్కుమంది కళాశాలల విద్యార్థులు తరగతులకు వెళ్ళకుండా ఊరేగింపు జరిపి నిరసన సభను ఏర్పాటు చేశారు

చైనీస్ అనుకూల కొమ్మును ప్రభుత్వ నివాసాలను ముట్టడించారు.

సుమారుగా రెండు కళాశాల విద్యార్థులు సమావేశమై చైనా దురాక్రమణను తరిమి వేయడంలో సర్వశక్తులూ వినియోగించాలని తీర్మానించారు.

సైనిక సహాయం చేయడానికి కెనడా సంసిద్ధత

ఇండియా అభ్యర్థిస్తే పరిశీలిస్తామని డైఫెన్ బేకర్ ప్రకటన

అట్టావా అక్టోబర్ 22 రాయిటర్] కమ్యూనిస్ట్ చైనా వాదులను తిప్పికొట్టేందుకు నిమిత్తం సైనిక సహాయానికై ఇండియా కోరితే ఎటువంటి అభ్యర్థనపైనా చైనా పూర్తిగా పరిశీలించగలదని ప్రధాని జాన్ డైఫెన్ బేకర్ నేడు ఇక్కడ అన్నారు.

సైనికులకు వలసిన సాధనసంపత్తి ఇంతవరకూ ఇండియా అధికారికంగా ఎటి అభ్యర్థన చేయలేదని కామన్స్ సభలో ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

లండన్ షేర్ మార్కెట్‌పై చైనా-ఇండియా పోరాట ప్రభావం

లండన్ అక్టోబరు 22 రాయిటర్]

అంతర్జాతీయ పరిస్థితిలో ఉద్రిక్తత హెచ్చుతున్న కారణంగా లండన్ స్టాక్ ఎక్స్ఛేంజీలో ముఖ్యమైన షేర్ల విలువలు నేడు కొన్నిలక్షల స్టెర్లింగ్ పౌండులమేరకు పడిరోయినవి.

చైనా ఇండియా సరిహద్దు వివాదం క్యూబా పట్ల అమెరికా ఉద్రేకాలు, ఇండుడి మార్కెట్‌లో బ్రిటన్ కలిగ సమస్యపట పాత్రను చైనా ఇవన్నీ కలిసి షేర్ మార్కెట్టుపై కొన్ని రోజులలోకూడా కోలుకోని పరిస్థితి కల్పించాయి

యుగోస్లావియా నూతన రాయబారిచే అధికార పత్రాల సమర్పణ

న్యూఢిల్లీ, అక్టోబరు 22 పి టి ఐ.]

భారతదేశంలో యుగోస్లావియా రాయబారిగా నియామకమైన డాక్టర్ రాడిఓజ్ ఉవాలిక్ తమ అధికార పత్రాలను నేడు ఇక్కడ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు సమర్పించారు.

'లేడీస్ చాట్లర్లీస్ లవర్' అమ్మకాలు చేసుకోడానికి గ్రంథ విక్రేతలకు సుప్రీంకోర్టు అనుమతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 22 పి.టి.ఐ.

'లేడీ చాట్లర్లీస్ లవర్" అనే పుస్తకాన్ని అమ్మినందుకు దానిని కలిగి ఉన్నందుకు బొంబాయిలోని హోటల్ సాల్ వారికి బొంబాయి హైకోర్టు విధించిన శిక్షపై అప్పీలు చేసుకోడానికి సుప్రీం కోర్టు నేడు ప్రత్యేక అనుమతి ఇచ్చినది. ఈదాడిలో రెండుక్షణ్ణంపైమై ఒకవిద్య మరణి చినది.

ఏడెన్ పట్టణంపై యెమన్ దాడి

ఏడెన్ అక్టోబర్ 22 రాయిటర్]

యెమెన్ బాంబరు, రెండు జెట్ యుద్ధవిమానాలు నేడు పశ్చిమ ఏడెన్‌లోని ఆప్రైవేట్ పట్టణంపై బాంబులు వేసినట్టు రాకెట్లు విసిరినట్టు తెలుస్తున్నది. ఈదాడిలో రెండుక్షణ్ణంపైమై ఒకవిద్య మరణి చినది.

బ్రిటన్ నుంచి వచ్చే విద్యార్థులకు నౌకా సౌకర్యాలు

లండన్, అక్టోబరు 22

బ్రిటన్ నుంచి బొంబాయి కరాచీలకు వచ్చే విద్యార్థుల కొరకు బ్రిటిష్ ఇండియా స్టీమ్ నావిగేషన్ కంపెనీ పత్రికల సౌకర్యం ఏర్పాటు చేస్తున్నది డెవోనియా సౌకర్యంలో తక్కువ రేటు టిక్కెట్టుతో ఏర్పాటు చేయవచ్చు బ్రిటన్ నుంచి విద్యార్థులను వైద్యాలకు యాత్రికులకు తీసుకు వెళ్ళడానికి ఈ నౌకలో రెండు పాయింటు ఆఫ్ యోగాలు వారు యులు టూరు అనివీ పంపిణీ పౌ 91, పడకగది తరగతి పౌ 90 పౌ138 పాల్ సుల్ మంచి అక్టోబరు 311 ఈ నౌకలు బయలుదేరి మాల్టా, పోర్ట్ సెయిడ్ ఏడెన్ కరాచీలమీదుగా నవంబరు 22 న బొంబాయికి వస్త

వ్యాపారసరళి

కొత్తూరు సీతయ్య గుప్త

ఫోన్ 42[illegible]

100 కిలోగా 9ముల తూక

సోమవారం 22-10-1962

సన్నబియ్యం కొ.	58-00	60-00
[illegible]	47-00	52-00
అక్కుళ్ళు	54 50	59-00
10 నెం.	52-00	59-00
గొట్టె	45-50	48 50
24 నెం.	37-00	38-00
యం. కె. కె.	34-00	35-00
కుమ్ము	30-00	31-00
ఢిల్లీ కొగాలు	38-00	44-00
కె. 12	31-00	—
తెల్ల కొన్నెలు	46-00	53-00
తప్పే	39-00	47-00
పచ్చ	34 50	38-50
కందులు	175-00	180-00
పెద్ద కందులు	62 00	66-00
ఎర్ర కందులు	58-00	60-00
పెసలు	45-00	50-56
మినుములు	68-00	72-00
పెసరలు	49-00	51-00
ఉలవలు	81-00	82-50
బెల్లం	60-00	64-00
మిర్చి	240-00	380-00
చింతపండు	88-00	115-00
ఉల్లిగడ్డ	18-00	22-00
గోధుమలు	62-00	70-00
నుక్క గోధుమలు	68-00	64-00
కుసుమలు	70-00	72-50
నువ్వులు	105-00	118-00
యిలాతి పలుకు	55-00	80-00
పెద్ద ఇలాతి	106-00	107-00
అముదాలు	58-00	60-00
వత్తి గింజలు	88-00	89-00
నూనె	18-00	18-25
పెద్ద కందిపప్పు	82-00	85-00
చిన్న కందిపప్పు	78-00	80-00
మినప పప్పు	108-00	105-00
పెసర పప్పు	65-00	68-00
పెసగ పప్పు	56-00	62-00
సిరి పెసగ పప్పు	75-00	77-00
అంక పప్పు కొ.	52-00	55-00
తనిలాలు కొ.	51-00	51-00
యిలాతిపాయ	88 00	80-00

దెబ్బడి భూమయ్య, నారాయణ

పెండి బంగారం నగల వర్తకులు

నిజామాబాద్

ఫోన్: 6280

తేలా బంగారం	124-00
నూనె మార్కు విళ్ళలు	124 25
పెండి లో	221 00
10 గ్రాములు	3-25
నవరత్న	98 00

బొంబాయి మార్కెట్

బొంబాయి నవంబరు 22

బులియన్ పెడి	222 00
వాయిదా	224 60
బంగారం రెడి	12 5
వాయిదా	121 95
నవరత్న	97 00

నూనెగింజలు రెడి

వేరుసెనగ పెడి	44-60
నిజాం	44 75
కొగమాండల్ రెడి	44-75

నూనెగింజలు (వాయిదా

అవిశె పెడ్డది	41-75
" చిన్న	40 25
ఆముదం బాలు	32 2
" పెడది	32 2
వేరుసెనగ మార్చి	19-1[illegible]
కొబ్బరినూనె	29-75
అవిశె	18 [illegible]
ఆముదం మొదటిరకం	14 20
రెండవరకం	13-70
పూదీన	116
పాదరసం	2100
కర్పూరం	17-50
లవంగాలు	865-00
మిరియాలు	161-00

పత్తి

బెంగాల్ దేశ	188-214
ధోలేరా	268-281
జరిల్లా	245-295

సర్వస్వం ధారపోసి చైనా దురాక్రమణను ప్రతిఘటిస్తాము

దేశరక్షణకు ప్రజలంతా దీక్షాకంకణం ధరించాలని హోం మంత్రి శాస్త్రి ఉద్ఘాటన

అల్వార్, అక్టోబర్ 21 పి టి ఐ

ఉత్తర సరిహద్దులలో దురాక్రమణను శాంతి పద్ధతులలో జరిగే పోరాటంలో శాస్త్రీయ జయాపజయాలు యెటువున్నప్పటికీ మన భూభాగంలో ప్రతి అంగుళం దురాక్రమణ దారులను వెళ్ళగొట్టడమే ప్రతి పౌరుడు మెలగవలసినదని కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ ఉద్ఘాటించారు

భారత సైన్యం సాహసోపేతంగా సరిహద్దులను రక్షిస్తున్నదనీ యిక ముందు కూడా సైన్యం అదే విధంగా తన పాత్ర నిర్వహించగలదనీ, మన కూడా సమీకరణతో సైనికులకు వెనుకనిలచిన పక్షంలో దేనికీ భయపడవలసిన అవసరం లేదనీ శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

శ్రీ శాస్త్రి యిక్కడకు యిరవై మైళ్ళదూరాన పరిస్కార్ వద్ద జరిగిన సమీకరణ సభలో ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు

దేశ రక్షణలో వున్నదనీ భారత జాతి త్యాగశీలత సమీకరణ హామీ ప్రదర్శనవలసిన పరిస్థితి యేర్పడినదనీ ఆయన పేర్కొన్నారు

1965 వ సంవత్సరం తర్వాతకూడా ఇంగ్లీషు వాడకంపై నంకల్పించిన శాసనం గురించికూడా ఆయన ప్రసంగించారు

శ్రీశాస్త్రి భాషా సమస్యపై సుదీర్ఘంగా మాట్లాడుతూ ప్రాంతీయ భాషకు అత్యున్నతస్థానం పుడాలనీ ప్రాంతీయభాషలలోనే విద్యాబోధన సాధ్యమనీ అన్నారు

ప్రభుత్వ వ్యవహారాల నిర్వాహణ అరవాలలో చేస్తారు

కాని రాష్ట్రాలమధ్య పరస్పర సంబంధాలకు అదనపు అధికారభాష ఉపయోగపడుతుందని యీ నిర్ణయ పట్ల హిందీ భాషా వాదులు ఆగ్రహం తెచ్చుకోరాదని ఆయనకోరారు

వివిధ పార్టీల నాయకుల ప్రకటనలు

చైనా దురాక్రమణ దారులను భారత భూభాగంనుంచి గెంటివేయడంలో ప్రభుత్వానికి సర్వసంకల్పాల ప్రజలు పూర్తి సహకారం అందించగలవని వివిధ రాజకీయ పార్టీల నాయకులు ముక్తకంఠతో నేడు పత్రికలు రాశారు

భారత సేనలు దాడి జరిపినపట్ల

నవచైనా వారా సంస్థ ఆరోపణ

పెకింగ్ అక్టోబర్ 22

ఈశాన్య సరిహద్దులలో చైనా సరిహద్దు కాలపై నేటి వేకువజామున భారత సేనలు తీవ్రమైన దాడి జరిపినట్లు నవచైనా వార్తా సంస్థ నేడు ఆరోపించింది

ఆత్మరక్షణార్థం చైనా సరిహద్దు దళాలు సమర్థనలోకి దిగవలసి వచ్చిందనికూడా నవచైనా వార్తా సంస్థ తన ఆరోపణలో పేర్కొన్నది.

లోహియా విజ్ఞప్తి

హైదరాబాదు, అక్టోబరు 22 పి టి ఐ

భారత దేశంపై చైనా దురాక్రమణ జరిపిన దుష్ఫలితం పర్యవసిస్తే పరిస్థితిని ప్రజలు శాంతి సుతంగాను, ధైర్యంగాను ఎదుర్కొనవలసిందిగా డాక్టర్ రామ్ మనోహర్ లోహియా నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు

దేశ సరిహద్దులలో నెలకొన్న పరిస్థితులపట్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన కారణం లేదని ఆయన అన్నారు.

అస్సాంకమ్యూనిస్టుపార్టీ సెక్రటేరియట్ నిర్మాణం

గౌహతి అక్టోబరు 22 పి టి ఐ

భారత కమ్యూనిస్టుపార్టీ అస్సాం శాఖ కౌన్సిల్ సెక్రటేరియట్ భారత దేశ ఈశాన్య, వాయువ్య సరిహద్దుల పైన చైనీయులు భారీ యెత్తున దాడులు జరిపినందుకు తీవ్రంగా గర్హించింది

సంప్రతింపులకు అనుకూల వాతావరణాన్ని సృష్టిస్తున్న పరిస్థితులలో చైనా దాడులు జరుపటం ప్రతి భారతీయ పౌరుడూ తీవ్రంగా ఖండించదగిన చర్య అని అస్సాం కమ్యూనిస్టుపార్టీ సెక్రటేరియట్ అత్యవసర సమావేశం తీర్మానించింది

సరిహద్దు సమస్య శాంతి పూర్వక సంప్రతింపుల ద్వారా పరిష్కారం కుదుర్చుకోవడానికి సర్వదా సంసిద్ధంగా ఉంటూ భారత దేశ ప్రాదేశిక సమైక్యతను సంరక్షిస్తూ దురాక్రమణను ఎదుర్కొనే ప్రభుత్వ విధానాన్ని తాము సంపూర్ణంగా బలపరుస్తున్నామని అస్సాం కమ్యూనిస్టుపార్టీ పత్రికటించింది

యెమన్ ప్రభుత్వానికి ఐక్యఅరబ్ రిపబ్లిక్ సాంకేతిక సహకారం

కైరో అక్టోబర్ 22 ఎ. ఎఫ్ పి

ఐక్య అరబ్ రిపబ్లిక్ నుంచి సాంకేతిక సహకారాన్ని తమ ప్రభుత్వం పొందుతున్నదని వత్రికా విలేఖరులకోసం యెమన్ విప్లవ ప్రభుత్వ వాయకుడు జనరల్ అబ్దుల్లా సల్లాల్ అన్నట్లు కైరో రేడియో ప్రకటించింది.

సామ్రాజ్య వాదం నుంచి యెమన్ కాపాడడానికి వీలైనంత త్వరలో ప్రజలకు తమ ప్రభుత్వం తోడ్పడుతుందని ఒక విళ్ళకు ఆయన సమాధానమిచ్చారు 'మా సోదరులైన ఆ పాకిస్తాన్ వారేతమ భవిత వ్యాన్ని నిర్ణయించుకోవాలి" అని కూడా ఆయన అన్నారు

యెమన్ పై దురాక్రమణను పొరిగి అరేబియా విరమిస్తే ప్రసక్తం దాని క్రిందనున్న యెమన్ ప్రాంతం భవితవ్యం విషయంపై సంప్రదింపులు జరపడానికి యోచిస్తాం లేకపోతే సమస్యపరిష్కారానికి మరొక మార్గాన్ని అన్వేషించవలసి ఉంటుంది" అనికూడా ఆయన అన్నారు.

పార్లమెంటు అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని శ్రీ ప్రకాశ్ వీర్ శాస్త్రి సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 22 పి టి ఐ

ఉత్తర సరిహద్దులలో లడక్ వేపాలవద్ద చైనాచేసిన దురాక్రమణవల్ల పర్యవసించిన పరిస్థితిని గురించి చర్చించేందుకు, పార్లమెంటు అత్యవసర సమావేశాన్ని జరుపాలని లోక్ సభ ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ప్రకాశ్ వీర్ శాస్త్రి నిన్న ఇక్కడ సూచించారు

సరిహద్దు పరిస్థితులపట్ల రాజకీయ పార్టీల వాయకుల అభిప్రాయాలపట్ల కూడా విశ్వాసముంచాలని ఆయన ఒక ప్రకటనద్వారా తెలియజేశారు.

గోవాకు ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తి

కోరుతూ గోవన్ ఫ్రంటు నాయకుల అభ్యర్థిన

పాండిచేరి, అక్టోబరు 22 పి టి ఐ

గోవాకు ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తి నివ్వాలని గోవాలో ఇటీవల ఏర్పాటు చేయబడిన గోవన్ ఫ్రంటు అధ్యక్షుడు ఇక్కడికి 26 మైళ్ళ దూరంలో ఉన్న మార్గావోలో జరిగిన ఒక బహిరంగ సభలో కోరారు

గోవన్ ఫ్రంటు అధ్యక్షుడు మెలీ సియన్ ఫెర్నాండిస్ సభకు అధ్యక్షత వహించారు

గోవన్ ఫ్రంటు ఆశయాల్ని వివరిస్తూ అనేకమంది ఆశ్రిత పక్షపాతం, లంచగొండితనం మొదలైన దురాచారాలను అన్ని పక్షాలూ గోవాలనుండి ఫ్రంటు తొలగించగలదని ఫెర్నాండిస్ పత్రికటించారు

పోలీసుల బలగాలకు బంగారు బాటిల్లు జేసే పదార్థాలకు పు కులతత్వమ్ అనే పరిస్థితిలోనూ కులతత్వానికి తావివ్వరాదని ఆయన హెచ్చరించారు కమూనిస్టులు, కులతత్వవాదులు మొదలైన జాతి విద్రోహులు ప్రస్తుత పరిస్థితులను స్వప్రయోజనాలకు ఉపయోగించుకోవడం చూడటం ప్రజల విధానకర్తవ్యమని శ్రీ ఫెర్నాండిస్ ఉద్ఘాటించారు

గోవాకు కేంద్ర పాలిత ప్రాంత ప్రతిపత్తి నివ్వటం విషయమై ఆయన వ్యాఖ్యానిస్తూ అది కేవలం విశేష ప్రతిపత్తి మాత్రమే కేంద్రాధికార పాలనే అవుతుంది కాని స్థానికప్రజలే తమ వ్యవహారాలను నిర్వహించుకోవడానికి దోహదం కలగదన్నారు కాబట్టి గోవాకు పూర్తి రాష్ట్ర ప్రతిపత్తి కావాలని ఆయన కోరారు.

భారత, చైనా సరిహద్దు సంఘర్షణల వార్తలకు కైరోపత్రికల ప్రాముఖ్యం

కైరో, అక్టోబరు 22 పి టి ఐ

భారత, చైనా సరిహద్దు సంఘర్షణల వార్తలను ప్రధాన శీర్షికలతో కైరోవారి పత్రికలు నిన్న ప్రకటించాయి

"భారత, చైనాలమధ్య పోరాటం ఇరుదేశాలమధ్య పూర్తిగా యుద్ధప్రకటనే ప్రమాదకరంగా పరిణమించింది అనే శీర్షికతో అధికార పత్రిక అల్ అహ్రామ్ ఈ వార్తను ప్రచురించింది

భారత చైనా సరిహద్దు సంఘర్షణలకు ఈవత్రికలో అపూర్వమైన ప్రాముఖ్యాన్ని ఇచ్చారు.

మలయా ప్రధానికి కామరాజ్ విందు

మదరాసు అక్టోబర్ 22

మదరాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ నిన్న రాత్రి మలయా ప్రధాని టుంకు అబుల్ రహమాన్ గౌరవార్థం విందు ఇచ్చారు రాష్ట్ర మంత్రులు మదరాసు హైకోర్టు న్యాయమూర్తులు, నగరంలోని దౌత్య కార్యాలయాల ప్రతినిధులు పురప్రముఖులు విందుకు హాజరైనారు

జపాన్‌లో ప్రదర్శనలు

టోక్యో, అక్టోబర్ 22

జపాన్‌లోని అమెరికా సైనిక స్థావరాలకు వ్యతిరేకంగా నేడు మంది విద్యార్థులు, కార్మిక సంఘాల సభ్యులు, గృహిణులు, మేధావులు, నేడు ప్రదర్శనలు జరిపారు టోక్యోలో 60000 మంది ప్రదర్శకులు నేడు యోకోటా సైనిక సావరంలో ప్రదర్శనలు చేశారు

బోధనా భాషగా ఇంగ్లీషు కొనసాగింపు

జాతీయ సమైక్యతకు ఎంతోదోహదం చేయగలదని శ్రీమతి లక్ష్మీమీనన్ వివరణ

నాగపూర్, అక్టోబర్ 22

పాఠశాలలలో, కళాశాలలలో బోధనాభాషగా ఇంగ్లీషును కొనసాగించడం జాతీయసమైక్యతకు చాలా దోహదంచేయగలదని విదేశాంగ వ్యవహారాలశాఖ స్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్, నిన్న ఇక్కడ అన్నారు.

యూనివర్సిటీ మహిళా సంఘాల సమాఖ్య సమావేశాన్ని ప్రారంభిస్తూ, శ్రీమతి లక్ష్మీమీనన్ పై విధంగా అన్నారు వివిధరాష్ట్రాల విద్యావిధానాలలో సమన్వయం లేకపోవడం జాతీయైక్యతకు చాలాహానికలుగచేస్తుందని ఆమె అన్నారు. భాషానిందలు దేశానికి నష్టంచేటుగా ఉన్నదని ఆమె చెప్పారు.

యెమన్ ప్రభుత్వానికి ఐక్యఅరబ్ రిపబ్లిక్ సాంకేతిక సహకారం

కైరో అక్టోబర్ 22 ఎ. ఎఫ్ పి

ఐక్య అరబ్ రిపబ్లిక్ నుంచి సాంకేతిక సహకారాన్ని తమ ప్రభుత్వం పొందుతున్నదని వత్రికా విలేఖరులకోసం యెమన్ విప్లవ ప్రభుత్వ వాయకుడు జనరల్ అబ్దుల్లా సల్లాల్ అన్నట్లు కైరో రేడియో ప్రకటించింది.

సామ్రాజ్య వాదం నుంచి యెమన్ కాపాడడానికి వీలైనంత త్వరలో ప్రజలకు తమ ప్రభుత్వం తోడ్పడుతుందని ఒక విళ్ళకు ఆయన సమాధానమిచ్చారు 'మా సోదరులైన ఆ పాకిస్తాన్ వారేతమ భవిత వ్యాన్ని నిర్ణయించుకోవాలి" అని కూడా ఆయన అన్నారు

యెమన్ పై దురాక్రమణను పొరిగి అరేబియా విరమిస్తే ప్రస్తుతం దాని క్రిందనున్న యెమన్ ప్రాంతం భవితవ్యం విషయంపై సంప్రదింపులు జరపడానికి యోచిస్తాం లేకపోతే సమస్యాపరిష్కారానికి మరొక మార్గాన్ని అన్వేషించవలసి ఉంటుంది" అనికూడా ఆయన అన్నారు.

అస్సాంకమ్యూనిస్టుపార్టీ సెక్రటేరియట్ నిర్మాణం

గౌహతి అక్టోబరు 22 పి టి ఐ

భారత కమ్యూనిస్టుపార్టీ అస్సాం శాఖ కౌన్సిల్ సెక్రటేరియట్ భారత దేశ ఈశాన్య, వాయువ్య సరిహద్దుల పైన చైనీయులు భారీ యెత్తున దాడులు జరిపినందుకు తీవ్రంగా గర్హించింది

సంప్రతింపులకు అనుకూల వాతావరణాన్ని సృష్టిస్తున్న పరిస్థితులలో చైనా దాడులు జరుపటం ప్రతి భారతీయ పౌరుడూ తీవ్రంగా ఖండించదగిన చర్య అని అస్సాం కమ్యూనిస్టుపార్టీ సెక్రటేరియట్ అత్యవసర సమావేశం తీర్మానించింది

సరిహద్దు సమస్య శాంతి పూర్వక సంప్రతింపుల ద్వారా పరిష్కారం కుదుర్చుకోవడానికి సర్వదా సంసిద్ధంగా ఉంటూ భారత దేశ ప్రాదేశిక సమైక్యతను సంరక్షిస్తూ దురాక్రమణను ఎదుర్కొనే ప్రభుత్వ విధానాన్ని తాము సంపూర్ణంగా బలపరుస్తున్నామని అస్సాం కమ్యూనిస్టుపార్టీ పత్రికటించింది

రాష్ట్ర అసెంబ్లీ యు. డి. ఎఫ్. ఖండన

హైదరాబాదు అక్టోబరు 21

రాష్ట్ర అసెంబ్లీలో యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ కార్యవర్గ అత్యవసర సమావేశం ఈరోజు, పార్టీ వాయకుడు శ్రీ కె. వి. నారాయణరెడ్డి ఇంటిలో జరిగింది

ఎవరూ రెచ్చగొట్టకున్నప్పటికీ, ముందుగానే ఒక పథకాన్ని రూపొందించుకొని భారత ప్రభుత్వం పై చైనా సామ్రాజ్యవాద తత్వాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఈవిషయంలో పూర్తిగా మద్దతు నీయగలమని ఒక తీర్మానాన్ని ఆమోదించారు ఈ కష్టసమయంలో ప్రజలందరూ పక్షపాతాలకు అతీతులై ఐక్యంగా నిలవడం అవసరమని కూడా యు డి ఎఫ్ కార్యవర్గ కోరింది

బెంగుళూరులో ఐదుగురు డి యం. కె. సభ్యుల అరెస్టు

బెంగుళూరు అక్టోబరు 21 పి టి ఐ.

పార్లమెంటు సభ్యుడు, డి యం కె వాయకుడు శ్రీ అనబ్బన్ సహా ఐదుగురు డి యం కె సభ్యులు, ఇక్కడి ఉత్తరువులకు ఉల్లంఘించి ప్రదర్శనం జరపాలని ప్రయత్నించగా నేడిక్కడ అరెస్టు యినారు రేపు వారిని మెజిస్ట్రేటుముందు హాజరు పరచగలరని తెలుస్తున్నది

త్రిపుర ప్రాంతంలో పాక్ విమానం విహారం

అగర్తాలా అక్టోబరు 21 యు ఎన్ ఐ

త్రిపుర ప్రాంతంలోని ఖోవాయ్ పట్టణంపై నిన్న ఉదయం ఒక విమానం విహారం చేసిపాకిస్తాన్‌కు తిరిగి వెళ్ళిపోయినట్టు నేడు ఇక్కడకు చేరిన వార్తల వల్ల తెలుస్తున్నది

నగరంలో ఈనెల 31 న సర్దార్ పటేల్ జయంత్యోత్సవాలు

హైదరాబాదు, అక్టోబరు 22 ఎ ఎన్ ఐ

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంత్యోత్సవాలు ఈనెల 31 వ తేదిన ప్రజాపరిషత్ కోఠీలో జరుగుతాయి రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఆధ్యక్షత వహిస్తారు

శ్రీ వల్లభాయ్ పటేల్ జీవిత చరిత్రపై వ్యాసాలు పాఠశాలల విద్యార్థులకు జయంత్యుత్సవకమిటీ విజ్ఞప్తి చేసింది

ఈ వ్యాసాలను ఈ నెల 27 వ తేదీ వరకు స్వీకరిస్తారు హిందీ, తెలుగు భాషలలో మాత్రమే ఈ వ్యాసాలు వ్రాయాలి ఉత్తమంగా ఎన్నికైన మూడు వ్యాసాలకు ఈకమిటీ బహుమతులను ప్రదానం చేస్తుంది

తగు వ్యాసాలను విద్యార్థులను, భారత ఉన్నత పాఠశాల హౌస్ నెం 14-9-728 గోపాలకృష్ణ మెమోరియల్ బజార్, హైదరాబాదు-5 అన్న అడ్రసుకు పంపాలి

ప్రాంతీయ భాషలలో సాంకేతిక శబ్దజాలం

ప్రాథమిక సన్నాహాలు పూర్తి అయినవని శ్రీ మాలి ప్రకటన

న్యూఢిల్లీ అక్టోబర్ 21 పి టి ఐ

సమీప భవిష్యత్తులో మా శాస్త్ర సాంకేతిక పదజాలాన్ని ప్రాంతీయ భాషలన్నిటిలో కూడా కమిషన్ ప్రచురించే కార్యక్రమాన్ని ప్రారంభించి కార్యక్రమాలకు మౌలిక ఏర్పాట్లన్నీ పూర్తి అయినవని కేంద్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ కె యల్ శ్రీమాలి నిన్న ఇక్కడ వెల్లడించారు

డాక్టర్ శ్రీమాలి శాస్త్ర సాంకేతిక పదజాల పరిభాషకు సలహా మండలి ద్వితీయ సమావేశంలో ప్రసంగిస్తూ ఆధునిక ప్రాంతీయ భాషలలో శాస్త్ర సాంకేతిక పదజాలం శాస్త్రీయ రూపకల్పన జరిగినంగని ఈ పని పత్యేక శాస్త్ర కమిషన్ ముందుతో ఒక పదకోశ కూడా సిద్ధమవుతుందని ప్రకటించారు

డాక్టర్ డి యస్ కొఠారి వాయకత్వాన ఏర్పడిన ప్రధాన అతిమతుకు అభివృద్ధి సాధించేందుకు డాక్టర్ శ్రీమాలి అభిన దించారు

అధికారభాష అధ్యక్ష ఉత్తరువు ప్రకారం సాధ్యమైనంతవరకు ఆ తర్జాతీయ పదజాలాన్నే ఆధారంగా గైకొనవలసిందిగా కమిషన్ ప్రయత్నించవలసిందని విద్యామంత్రి తెలియజేశారు

వివిధ ప్రాంతీయ భాషలలో అవసరమైన శాస్త్రీయ గ్రంథాలను రచించేటప్పుడు కూడా కమిషన్ ప్రయత్నం అధికశిక్షణ పద్ధతులను కేంద్రీకరించి దీని ప్రకారం శాస్త్రీయ గ్రంథరచనకు తగు ఏర్పాటు చేయవలసివచ్చిన విధి విధి విధానాలు విద్యాలయాలకు కూడా లేఖలు ఇవ్వటం జరిగినదనీ, ఒక వేళ విశ్వవిద్యాలయాలు ఈ విషయంలో అత్యంత పద తమకుంటాయి ఈ కార్యక్రమానికి అయ్యే ఖర్చు మాటికిమాటికి పెంచడం పోయి తగ్గించగలదని కూడా శ్రీ మాలి తెలియజేశారు

చైనా దురాక్రమణకు తలపడటం శోచనీయం

మంత్రి మీర్ అహమ్మద్ అలీఖాన్ ప్రకటన

హైదరాబాదు, అక్టోబరు 22 (ఎ. ఎన్ ఎస్.)

చైనాతోసహా ప్రపంచరాజ్యాలన్నిటితో భారత దేశం ఎల్లప్పుడూ స్నేహసంబంధాలతో ఉండాలనిఆశగా పడుతున్నప్పటికి చైనా తన దురాక్రమణ ద్వారా అనోన్యమైత్రికి సిద్ధంగా ఉన్నట్లు నిరూపించుకోవడం చాలా విచారకరమైన విషయం అని రాష్ట్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ నిన్న ఇక్కడ అన్నారు

సికిందరాబాదు, రైల్వేఇన్ స్టిట్యూట్ శాలల బార్డ్ కోత్సవ సందర్భంలో బహుమతులు పంచుతూ, అనేకశతాబ్దాలుగా మన పొరుగున ఉన్న మిత్రరాజ్యమైన చైనా, నెడుపరిహద్దుల వద్ద సాయుధ దురాక్రమణలు చేయడం ద్వారా శత్రుత్వ వైఖరిని అవలంబించింది చైనాతో భారతదేశం స్నేహానికి ప్రాధాన్యమిస్తున్నది. కాని ఆ దేశ తమ మిత్రరాజ్యంపై దాడి చేయటానికి సంకల్పించింది భారత దేశం తగిన విధంగా ప్రతీకారం చేయగలదని చైనా త్వరలోనే తెలుసుకోగలదు అని అన్నారు

అనంతరం మంత్రి పరిహారుపద్ధ చైనాదురాక్రమణలను ప్రతిఘటిస్తున్న భారతసైనికులను పశంసిస్తూ దుర్భేద్యమైన కొండ ప్రాంతాలలో మన జవానులు వీరోచితంగా పోరాడుతున్న దుకు వారిని మనం తప్పక అభినందించాలని అన్నారు.

తరువాత ఆయన రాష్ట్ర పోలీసు త్వరితంగాను, సులభంగాను, జరిగేందుకై రైల్వేలు నిర్మిస్తున్న పాత్రను గురించి ప్రస్తావిస్తూ, వారు వస్తుతం కేవలావసరవస్తువులనే గాక దేశ రక్షణకు ముఖ్యంగా అవసరమైన సైనికులను కూడా త్వరితగతి గా నిరి తస్థలాలకు చేరవేయడంలో నిమగ్నులైనారని అభివందించారు

అటల పోటీలవల్ల నిన్నటలో, పెద్దలలో క్రీడాసంఘం అభివృద్ధి పెందుతున్నదని ఆయన అన్నారు

ముందుగా రైల్వే ఇన్ స్టిట్యూట్ ఉపాధ్యక్షుడు శ్రీ ఆర్ పి. సింగ్ సభికులకు స్వాగతం చెప్పారు కార్యదర్శి శ్రీ యం వి చలపతి రావు వందన సమర్పణ తో ఉత్సవం ముగిసింది.

నెల్లూరులో అధికవర్షాలు

పలపు ప్రాంతాల జలమయం

నెల్లూరు, అక్టోబర్ 22 పి టి ఐ.

ఈ నెల 18వ తేదీనుండి నెల్లూరులో అధికంగా వార్తాలు కురుస్తున్నాయి.

పట్టణంలోని పలపు ప్రాంతాలన్నీ మోకాటి లోతు నీటిలో మునిగిపోయాయి. అక్కడ గుడిసెలలో నివసిస్తున్న దాదాపు వెయ్యి కుటుంబాల వారు నిరాశ్రయులైనారు

మరికొన్ని వరదలు వచ్చినందున, అత్మకూరు చెరువుకు గండిపడినదున నెల్లూరు-మద్రాసు రోడ్డుపైన రాకపోకలకు అవరోధ ఏర్పడింది

ఇది యిలా ఉండగా నెల్లూరు పట్టణంలో ప్లేగు వ్యాధి కూడా ఉధృతంగా వ్యాపించినట్టు తెలుస్తున్నది. పట్టణంలో ఎక్కడ చూసినా అస్వస్థతుల సుందర మందుల కొరకు నిలబడ్డ రోగుల వరుసలు కన్పిస్తున్నాయి

గోరక్‌పూర్ కాల్పులపై విచారణ

న్యాయమూర్తి శ్రీ బి. ముఖర్జీ నియామకం

లక్నో అక్టోబర్ 22 పి టి ఐ

ముఖ్యమంత్రి శ్రీ సి బి గుప్త అధ్యక్షతన యు పి మంత్రివర్గ మండలి నిన్న ఇక్కడ సమావేశమై ఈ నెల 20 వ తేదీన గోరక్‌పూర్ నగరం జరిగిన కాల్పులపై విచారణ జరిపేందుకు న్యాయమూర్తి శ్రీ బి ముఖర్జీ నియమించింది

'మనస్వాతంత్ర్య కాంక్షకు ఇది విషమ పరీక్ష'

కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ దేబర్ హెచ్చరిక

హైదరాబాద్ అక్టోబర్ 22 యు. యస్ ఐ పి టి ఐ

లడక్ వేపాల ప్రాంతాలలో చైనా దురాక్రమణ 'మన స్వాతంత్ర్యకాంక్షకు పరీక్ష' వటదని అఖిల భారత కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు యు యన్ దేబర్ నేడిక్కడ వక్కాణించారు

గోల్వాల్కర్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఉత్సవం జరుపుతూ శ్రీ దేబర్ చైనా దురాక్రమణ దారులను ఎదుర్కొనడంలో భారత సైనికులు అసమాన ధైర్య సాహసాలను ప్రదర్శిస్తున్నారనీ ఇలాంటి యుద్ధ సామగ్రులు ప్రజలు సమకూర్చి దేశ ఖర్చుపై ఎక్కువగా ఆధారపడి యుండగలదనీ పరిశీలకులు తున్నదనికూడా వారు అన్నారు తనకు ఉన్న ఆదాయపు మార్గాలన్నిటినీ వినియోగించి దేశంలో పరిశ్రమలు పెంచి చాలవే భారత దేశం సాహతిహాలాడింది కాని ఇలాంటి పరిస్థితి ఏర్పడినప్పుడు మన సర్వస్వం దేశ రక్షణకు వినియోగించవలసి యుంటుంది అదుపలన ప్రజల దురాక్రమణ దారులను ఎదిరించటంలో పోరుకూడాలని అడ్డదండలుగా నిలవాలి ఏది ఏమైనప్పటికి మనవాళికి మాత్రం ఇదొక పరీక్ష అని శ్రీ యు యన్ దేబర్ పత్రికటించారు

దేశంలో పరిస్థితులు మారడం మాత్రమే స్వాతంత్ర్య లక్ష్యం కాదు దేశ సంస్కృతి మన కోట్లు ప్రజలకు సర్వతో ముఖాభివృద్ధి చెందే దేశాన్ని అర్థికంగా పరిపుష్టంచేసే అవకాశాలు ఉండడమే స్వాతంత్ర్య లక్ష్యం. ఇతర రంగాలలో అభివృద్ధి సాధించాలంటే వ్యవసాయాభివృద్ధి చాలా ముఖ్యమైనది. భారతదేశ వ్యవసాయకంగా అరికంగా అభివృద్ధి సాధించనిదే పారిశ్రామిక రంగంలో అభివృద్ధి చెందటం సాధ్యం కాదు

వ్యవసాయాభివృద్ధి ఎక్కువగా పశుసంపదపైనే ఆధారపడి యున్నది వ్యవసాయ దారులకు కావలసిన నీటి సరఫరా, ఎరువు తదితరములు మాత్రమే కాదు అధిక దన్నుటానికి పుష్కరమైన ఎదులు ఎంతో అవసరమని మరొక మూడు సంవత్సరాల వరకైన మనం ఎదులపై ఆధారపడడం తప్పదు దానికి కారణం మన దేశంలో రైతాంగ అధికభాగ వ్యవసాయానికి పశువులపైనే ఆధారపడి యున్నారు. అని శ్రీ దేబర్ అభిభాషించారు

వ్యవసాయోత్పత్తులకు సరసమైన ధరలు

నిర్ణయించడం అవసరమని శ్రీ రాజ్‌నారాయణసింగ్ వివరణ

పాట్నా, అక్టోబర్ 22

దేశంలో సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థకు డాలంటే వ్యవసాయిక, పారిశ్రామిక ఉత్పత్తులకు సరసమైనధరలు నిర్ణయించడ అవసరమని సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజ్ నారాయణ్ సింగ్ నిన్న ఇక్కడ అన్నారు ధరల పెరుగుదల వల్ల సామాన్య పరజానీకానికి అధిక నష్టం వాటిల్లుతున్నదని కూడా ఆయన అన్నారు

'జాతీయ సమైక్యతకు చైనావంచకుల సవాలు'

సరిహద్దు దాడులపై అమెరికా విదేశాంగశాఖ వ్యాఖ్య

ఇండియావట్ల పూర్తి సానుభూతి కలిగి ఉన్నామని ప్రకటన

వాషింగ్టన్, అక్టోబరు 22

హిమాలయాలలోని భారతస్థావరాలపై చైనాసేనలు దాడి చేయడం, ఇండియా జాతీయసమైక్యతకు వంచకుల సవాలేనని అమెరికా విదేశాంగశాఖ నేడొక ప్రకటనలో నిరసించింది.

హింసాత్మకమైన దురాక్రమణ చర్యకు చైనా పూనుకొనడం విస్మయం కలుగజేస్తున్నదనీ, అమెరికా విదేశాంగశాఖ ఈ ప్రకటనలో పేర్కొన్నది.

"చైనా సవాలును ఎదుర్కొంటున్న ఇండియావట్లనే మేము సానుభూతి కలిగివున్నాము" అని ప్రకటనలో విదేశాంగశాఖ స్పష్టీకరించింది కూడా

పైనికి సామగ్రి కొరుగోలుకు ఇండియాకోరిన పక్షంలో సానుభూతితో పరిశీలించగలమని కూడా ప్రకటన పేర్కొన్నది,

పరిహద్దు పరిస్థితి అమెరికా ప్రభుత్వం ఎప్పటికప్పుడు శ్రద్ధతో పరిశీలిస్తూ ఉన్నది.

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors at the Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad Managing Editor & Publisher K.